# నరసింహ శతకము



శ్రీ మనోహర ! సురా ర్చిత ! సింధు గంభీర !
భక్తవత్సల ! కోటి భానుతేజ ।
కంజనేత్ర । హిరణ్య – కశ్యపాంతక శూర ।
సాధురక్షణ ! శంఖ చక్రహస్త !
ప్రహ్లాదవరద ! పా పధ్వంస ! సర్వేశ !
క్షీరసాగరశాయి ! కృష్ణవర్ణ !
పక్షివాహన ! నీల – భ్రమరకుంతలజాల !
పల్ల వారుణ పాద – పద్మ యుగళ !

తే॥ చారు శ్రీ చందనాగురు – చర్చితాంగ !
కుందకుట్మలదంత ! వై కుంఠ ధామ !
భూషణవికాస ! శ్రీ ధర్మ – పు ర నివాస !
దుష్టసంహార ! నరసింహ ! – దురితదూర !

సీ॥ పద్మలోచన ! సీసపద్యముల్ నీ మీ ఁద
జెప్పఁబూనితినయ్య, చిత్తగింపు
గ ణ యతి ప్రాస లక్షణముఁ జూడఁగ లేదు
పంచ కా వ్య శ్లోక పఠన లేదు
అమరకాండత్రయం బరసి చూడఁగలేదు
శాస్త్రీయ గ్రంథముల్ చదువలేదు
నీ కటాక్షంబున నే రచించెదఁ గాని
ప్రజ్ఞ నాయది కాదు ప్రస్తుతింపఁ

తే॥ తప్పుపడ నేమి సద్భక్తి తక్కువౌనె?
చెఱకునకు వంక పోనేమి – చెడునె తీపి
భూషణ వికాస ! శ్రీ ధర్మ – పుర నివాస !
దుష్ట సంహార ! నరసింహ ! – దురితదూర !

# నరసింహ శతకము



సీ॥ నరసింహ! నీ దివ్య - నామ మంత్రముచేత
దురిత జాలము లెల్ల - ద్రోలవచ్చు
నరసింహ! నీ దివ్య - నామ మంత్రముచేత
బలువైన రోగముల్ - బాపవచ్చు
నరసింహ! నీ దివ్య - నామ మంత్రముచేత
రిపు సంఘముల సంహ - రింపవచ్చు
నరసింహ! నీ దివ్య - నామ మంత్రముచేత
దండహస్తుని బంట్ల - దఱుమవచ్చు

తే॥ భళిర ! నే నీ మహామంత్ర - బలముచేత
దివ్య వైకుంఠ పదవి సాధింపవచ్చు
భూషణవికాస ! శ్రీధర్మ - పుర నివాస !
దుష్టసంహార ! నరసింహ ! - దురితదూర !

సీ॥ ఆదినారాయణా - యనుచు నాలుకతోడఁ
బలుక నేర్చినవారి - పాదములకు
సాష్టాంగముగ నమస్కార - మర్పణ జేఁసి
ప్రస్తుతించెదనయ్య - బహు విధముల
ధరణిలో నరులెంత - దండివారైనను
నిన్నుఁ గానని వారి - నే స్మరింప
మేము శ్రేష్ఠుల మంచు - మిడుకుచుండెడివారి
చెంతఁ జేరఁగబోను - శేషశయన

తే॥ పరమ సాత్వికులైన నీ - భక్తవరుల
దాసులకు దాసుఁడను సుమీ - ధరణిలోన
భూషణవికాస ! శ్రీధర్మ - పుర నివాస !
దుష్టసంహార ! నరసింహ ! - దురితదూర !

# నరసింహ శతకము



సీ॥ ఐశ్వర్యములకు ని-న్ననుసరింపగలేదు
ద్రవ్య మిమ్మని వెంటఁ - దగులలేదు
కనక మిమ్మని చాలఁ - గష్టపెట్టగలేదు
పల్లకిమ్మని నోటఁ - బలుకలేదు
సొమ్ము లిమ్మని నిన్ను - నమ్మి కొల్వఁగలేదు
భూము లిమ్మని పేరు - పొగడలేదు
బలము నిమ్మని నిన్ను - బ్రతిమాలగాలేదు
పశుల నిమ్మని పట్టు - బట్టలేదు

తే॥ నేను గోరిన దొక్కటే - నీలవర్ణ
చయ్యనను మోక్ష మిచ్చినఁ - జాలు నాకు
భూషణవికాస ! శ్రీధర్మ - పుర నివాస !
దుష్టసంహార ! నరసింహ ! - దురితదూర !

సీ॥ మందుడనని నన్ను - నిందజేసిన నేమి?
నా దీనతను జూచి - నవ్వనేమి?
దూరభావములేక - తూలనాడిన నేమి?
ప్రీతిసేయక వంకఁ - బెట్టనేమి?
కక్కసంబులు పల్కి - వెక్కిరించిన నేమి?
తీవ్రకోపముచేత - దిట్టనేమి?
హెచ్చుమాటలచేత - నెమ్మలాడిననేమి?
చేరి దాపట గేలి - సేయనేమి?

తే॥ కల్పవృక్షమువలె నీవు - గల్గ నింకఁ
బ్రజల లక్ష్యంబు నాకేల - పద్మనాభ!
భూషణవికాస ! శ్రీధర్మ - పుర నివాస !
దుష్టసంహార ! నరసింహ ! - దురితదూర !

# నరసింహ శతకము



సీ॥ చిత్తశుద్ధిగ నీకు సేవజేసెదఁగాని
పుడమిలో జనుల మెప్పులకుఁగాదు
జన్మ పావనతకై స్మరణఁ జేసెదఁగాని
సపరివారిలోఁ బ్రతి ష్ఠలకు గాదు
ముక్తికోసము నే - మ్రొక్కి వేడెదఁగాని
దండిభాగ్యము నిమి త్తంబుగాదు
నిన్నుఁ బొగడు విద్య నేర్చితినేకాని
కు క్షి నిండె డు కూటి - కొఱకుఁగాదు

తే॥ పారమార్థికమునకు నేఁ - బాటుపడితిఁ
కీర్తికి నపేక్ష పడలేదు - కృష్ణవర్ణ !
భూషణవికాస ! శ్రీధర్మ - పుర నివాస !
దుష్టసంహార ! నరసింహ ! - దురితదూర !

సీ॥ శ్రవణ రంధ్రముల నీ - సత్కథల్ పాడంగ
లేశ మానందంబు - లేనివాఁడు
బుణ్యవంతులు నిన్నుఁ - బూజసేయఁగ జూచి
భావమం దుత్సాహ - పడనివాఁ డు
భక్తి వర్యులు నీ ప్రభా-వముల్ పొగడంగఁ
దత్పరత్వము లేక - తలఁగునాఁడు
తన చిత్తమందు నీ - ధ్యాన మెన్నఁడులేక
కాలమంతయు వృధా - గడుపువాఁడు

తే॥ వసుధలోనెల్ల వ్యర్థుఁడు - వాఁడెయగును
మఱియు జెడుగాక యెప్పుడు - మమతనొంది
భూషణవికాస ! శ్రీధర్మ - పుర నివాస !
దుష్టసంహార ! నరసింహ ! - దురితదూర !

# నరసింహ శతకము



సీ॥ గౌతమీ స్నానాన గడతేరుదామంటె
మొనసి చన్నీళ్ళలో మునగలేదు
తీర్థయాత్రలచేఁ గృ తార్థుఁ డౌదామంటె
బడలి నేమంబు నే నడుపలేను
దానధర్మలుల సద్గతిని జెందుదమంటె
ఘనముగా నావద్ద ధనములేదు
తపమాచరించి సా ర్థకత నొందుదమంటె
నిమిషమైన మనసు నిలుపలేను

తే॥ కష్టములకోర్వ నాచేతఁ - కాదు, నిన్ను
స్మరన చేసెద నా యథా - శక్తికొలఁది
భూషణవికాస ! శ్రీధర్మ - పుర నివాస !
దుష్టసంహార ! నరసింహ ! - దురితదూర !

సీ॥ అర్దినాంద్రకు నీక - హాని చేయుటకంటె
దెంపుతో వసనాభి - దినుటమేలు
ఆడుబిడ్డల సొమ్ము - నపహరించుటకంటె
బండఁ గట్టుక నూతఁ - బడుటమేలు
ప రుల కాంతలబట్టి - బల్మిఁ గూడుటకంటె
బడబాగ్ని కీలలఁ - బడుటమేలు
బ్రతుకఁజాలక దొంగ - పనులు చేయుటకంటె
కొంగుతో ముష్టెత్తు - కొనుటమేలు

తే॥ జలజదళనేత్ర నీ భక్త - జనులతోడ
జగడమాడెడుపని కంటెను - చావు మేలు
భూషణవికాస ! శ్రీధర్మ - పుర నివాస !
దుష్టసంహార ! నరసింహ ! - దురితదూర !